


# మగవాడి నీతి

పి. ఎస్. నారాయణ

**నీతి అందరికీ ఒకటే అనేది పుస్తకం - మగాడికి, అందులోనూ భర్త అనే అందలం ఎక్కినవాడికి - ఒక నీతి - ఆడదానికి, భార్య అయిందానికి ఇంకొక నీతి.**
**అలాటి ద్వంద్వనీతికి ఆకురాయి లాటిది పరాయి ఆడది. మరి ఆ భర్త మనసువేసిన కోటి రంగులు ఎంత వికారమైనవి!**

ఎదురుగ్గా వెన్నెల!

గుర్నాథానికి కళ్ళు తిరిగినంత పనయింది. శరీరంలో ఓ ఉద్వేగం... ఊహించని సంఘటన!

అది సికింద్రాబాద్ స్టేషన్. ఎండాకాలం. మధ్యాహ్నం మూడు గంటలు. ఒళ్ళంతా చెమటలు పడుతున్న సమయంలో గోల్కొండలో తన సీటు ఎదురుగ్గా సీట్లో వచ్చి కూర్చున్న వెన్నెల, సర్వం మరిచిపోయేలా అతడి శరీరాన్ని చల్లదనపు పులకరింపులతో తడిపివేసింది.

ఆమె కూర్చుంటూనే గుర్నాథం వంక ఓరచూపు చూసింది. చిరునవ్వు నవ్వింది.

ఒళ్ళంతా కళ్ళు చేసుకొని ఆమెనే చూస్తున్న గుర్నాథానికి ఆమె నవ్వు తన కోసమే కేటాయించినట్లుగా ఉబ్బి తబ్బిబ్బయ్యాడు- కాని, ఆడపిల్లకు నుదుటున కుంకుమ ఎలాగో వెన్నెల పెదాలకు చిరునవ్వు అలా అని అతడికి అరగంట తరువాత గానీ అర్థం కాలేదు!

అప్పటికి అతడి ఆవేశం తగ్గింది.

అప్పుడే గోల్కొండ కదిలింది.

"మనం ఎన్నింటికి వెళతాం?" ఆమె ఆ ప్రశ్న వేసేటంత వరకూ తన పక్కన తన భార్య కూర్చున్నదనే విషయాన్ని అతడు గుర్తించలేకపోయాడు. ఆమె రెండు నెలల కొత్తపెళ్ళాం. కాజీపేటలో ఉన్న పెద్ద బావమరిది ఇంటికి ప్రయాణం. ...ఆమెకు ఇంకా భర్త అంటే బిడియం వీడలేదు!

"రెండున్నర గంటలు!"

"మా అన్నయ్య స్టేషన్‌కు వస్తాడంటారా?"

"రాకపోతే ఊరుకుంటానా?"

ఆ అమ్మాయి కాస్త తడబడింది: "వాడితో గొడవ పడబోకండి... అసలే అమాయకుడు వాడు!"

"ఎవరి వాళ్ళు వాళ్ళకు ఎప్పుడూ అమాయకులే!

"ఎక్స్‌క్యూజ్ మీ... బండి కరెక్ట్ టైంకే బయల్దేరిందా అండీ...!" వెన్నెల మాటలు మంచుముక్కల్లా మీద పడ్డాయి. ఒళ్ళంతా విద్యుత్ ప్రవహించినట్లనిపించగా కొత్త పెళ్ళాం అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలన్న విషయాన్ని కూడా మరిచిపోయి, నోరు తెరిచేశాడు గుర్నాథం: "ఏఁవన్నారు?"

"బండి సరైన టైంకే బయల్దేరిందా అని!"

ఆమె మాటలను అతడికి కత్తిరించటం ఇష్టంలేక పోయింది. ఆమె మాట్లాడుతున్నప్పుడు ఏర్పడుతున్న బుగ్గల్లో సొట్టలు అతడి కను రెప్పలను కూడా ఆర్పకుండా చేస్తున్నాయి.

"ఆఁహాఁ..."

"మీరూ విజయవాడకేనా?"

తన దురదృష్టానికి నీరసించిపోయాడు గుర్నాథం. ఆ పెద్ద బావమరిది మూడో కొడుకు విజయవాడలో ఉంటే ఎంత హాయిగా ఉండేది?- తను వెన్నెలను ఆరేడు గంటలు వదిలి ఉండేవాడు కాదు!

'మిమ్మల్ని ఎక్కడో చూసినట్లున్నది!' అడుగుదాం అన్నట్లుగా కళ్ళల్లో కాంతి...

'నన్ను ఎంతోమంది ఎక్కడో అక్కడ, ఎప్పుడో అప్పుడు చూసే ఉంటారు' అన్నట్లుగా పళ్ళన్నీ బయట పెట్టేసి ముత్యాలు రాల్చేస్తోంది- అంతే!

"మీ పేరు?" గొణుగుతున్నట్లుగా అడిగాడు.

"మంజుల!"

"ఊరు" ఊరంతటికీ వెన్నెల!

"ఇంతకీ మా అన్నయ్యను మీరు ఏమీ అనరు గదా!" కొత్త భార్య సుమిత్ర దీనకంఠం గుర్నాథానికి ఛర్రున కోపాన్ని తెప్పించేసింది.

"చంపేస్తాను!" అన్నాడు వినుగ్గా- భార్య వంక గుర్రుగా చూస్తూ.

"అమ్మో!" భర్తంటే ఏమిటో ఇంకా పూర్తిగా అవగాహన కాని భార్య.

మాట అన్న తరువాత తను ఏమన్నాడో అర్థమయ్యేటప్పటికి తడబడ్డాడు. భయపడ్డాడు. ఛ...ఛ... ఎంత పొరబాటు మాట అనేశాడు. సంబాళించుకుంటూ, "మీ అన్నయ్యను కాదు లేవే... సరిగ్గా టైంకు కాజీపేట తీసుకువెళ్ళకపోతే ఈ రైలింజన్ డ్రైవర్ను!" అన్నాడు.

వెన్నెల పిండిని వెదజల్లింది! మల్లెలు కుమ్మరించింది.

"మీరు నవ్వుతున్నారు!" అనునయంగా ముఖం పెట్టి అన్నాడు.

"తప్పా?"

"భలే వారే!... మీరు నవ్వండి... నవ్వకపోండి... మధ్యలో నాకేటి?" అన్నాడు ఆమె మొఖంలోకే చూస్తూ.

ఆమె బుగ్గసొట్టలు, అతడి చూపులకు అయస్కాంతాలు.

గుర్నాథం భార్య మెడ పైకెత్తి అతగాడి చెవి దగ్గరకు నోరు జేర్చి "ఆవిడ మీకు తెలుసా అండి!" అన్నది.


ఏం సమాధానం చెప్పాలో తెలియనట్లుగా చికాగ్గా మొఖం పెట్టాడు క్షణం. తరువాత తేరుకొని, "ఆఁ... ఆఁ... తెలును... తెలియక పోవడమేమిటీ... మన ఊరే... మన వీథే... మా స్నేహితుడి భార్య!" అన్నాడు... తన తెలివికి తనే సంతోషిస్తున్నట్లుగా ఒకసారి నవ్వాడు కూడా.

మంజుల హాయిగా పెద్దగా నవ్వేసి- అతడి మాటలు వింటూనే- వెనగ్గా ఉన్న పొడవాటి జడను ముందుకు లాక్కొని చివర్లను చేత్తో మెలి తిప్పసాగింది.

గుర్నాథం ఠీవీగా మెడ పైకెత్తాడు. తను చెప్పిందాంట్లో అబద్ధమేమీ లేదు... చివరిది తప్ప! కాకపోతే నాలుగయిదు వందలు తనవి కావూ అనుకుంటే తన స్నేహితుడె వరికైనా ఒకరోజు భార్యగా ఉండటానికి ఆ వెన్నెలకు ఏమాత్రం అభ్యంతరం ఉండదు!

ఎవ్వరికో ఏమిటి- తనకే అవుతుంది... 'ఛ!ఛ!'... ఏమిటా వెధవ ఆలోచనలు... పక్కన కొత్త పెళ్ళాన్ని పెట్టుకొని'- గుంభనగా కూర్చున్నాడు గుర్నాథం... అదిగాని సంగతి పసిగట్టింది అంటే అనవసరంగా అదో రభస.

"కాసిని చల్లటి మంచినీళ్ళివ్వ గూడదూ!" వీణ మీటినట్లు నొక్కింది.



## అంధుల కోసం అద్భుతవనం

కళ్ళుండీ ప్రకృతి అందాలను చూడనివారు కొందరు. దృష్టి లేక ఆ భాగ్యాన్ని కోల్పోయిన వారు మరి కొందరు. ఇజ్రాయెల్‌లోని బీర్‌షెబా పట్టణంలో అంధులకోసం ఒక విలక్షణమైన ఉద్యానవనం నెలకొల్పారు. మొక్క వివరాలు తెలుసుకోవడానికి చక్కని ఏర్పాట్లు చేశారు. బాట వెంబడి కట్టబడిన తాడు వారికి దారి చూపిస్తుంది. తాడులోని ముడి బోర్డును సూచిస్తుంది. బోర్డుపైన బ్రెయిలీలో మొక్క వివరాలు ఉంటాయి. ఆ మొక్కను రుచి, వాసన చూడవచ్చా లేదా నారు మొక్కను తీసుకోవచ్చా మొదలైన విషయాలు పొందుపరిచారు. ఈ ఉద్యానవనంలో మొక్కల వివరాలు తెలిపే బ్రెయిలీ కరపత్రాలతో బాటు, కాసెట్‌లు గల వాక్‌మన్‌లు కూడా లభిస్తాయి.

సమ్మెట గోవర్ధన్

వంద రూపాయల పెళ్ళి బహుమానం వాటర్ బాటిల్ చటుక్కున బుట్టలో నుంచి బయటకు లాగాడు. "తీయవే... తీయవే... గ్లాను తీయవే!" అన్నాడు హడావుడిగా భార్యను.

ఆమెకు భర్త ప్రవర్తన ఈ రెండు నెలల్లోనూ ఏనాడూ కనబడని రీతిగా కనబడింది ఆ క్షణాన.

ఆవిడగారు బండెక్క నప్పటినుంచీ చూస్తున్నది- ఈయన గారికి ఒళ్ళూ పై తెలియటం లేదు!

అందుకే, గుండెల్లో తెలియని గుబులుతో- ఇద్దర్నీ మార్చి మార్చి చూసింది ఓ నిముషం!

గుర్నాథం- అతి జాగ్రత్తగా గ్లానులోకి నీళ్ళు వంచి ఆమెకు ఇచ్చాడు. ఆమె గ్లాను ఎత్తి పట్టుకొని- మెడపై కెత్తి తాగేసింది.

'ఏమాటకు ఆమాటే అనుకోవాలి!- చాలా బాగున్నది ఆమె!' అనుకున్నది సుమిత్ర.

అలా మెడెత్తి నీళ్ళు తాగుతుంటే సిల్కుచీరె పమిట జారి ఒళ్ళో పడింది. గుర్నాథానికి మొదటి పెగ్గుకే కిక్కిచ్చినంత పనయింది. నీళ్ళు తాగి మెడ వంచుతుండగానే- మళ్ళీ పమిట ఎక్కడ సర్దుకుంటుందో అన్నంత భయంగా- "ఇంకాసిని కావాలా!" అన్నాడు.

"వద్దండీ... థ్యాంక్స్!"

సిగ్గు పడుతున్న సుమిత్రకు బాధ తప్పిస్తూ మంజుల పమిటను గుండెల మీదుగా కప్పుకున్నది. గుర్నాథం కాస్త క్రిందకు దిగాడు. మంచినీళ్ళు తను కాసిని తాగి బాటిల్‌ను బుట్టలో పెడుతుండగా "నాకూ కాసిని ఇవ్వండి!" అన్నది సుమిత్ర.

చికాకు వేసింది గుర్నాథానికి. "మూత పెట్టకముందు అడగవచ్చు గదా!"

మాట్లాడలేక పోయింది ఆమె. ఇంకా అతడి వాగ్ధాటికి అలవాటు పడలేదన్నట్లుగా- భయం భయంగా ఒకసారి అతడి ముఖంలోకి చూసి తల వంచుకున్నది. అతడిచ్చిన గ్లాను అందుకొని నీళ్ళు తాగి తిరిగి ఇచ్చేసింది. అతడు గ్లానును, బాటిల్‌ను బుట్టలో సర్దేసి సీటు కింద పెట్టాడు.

పావుగంట బట్టీ మనస్సులో మననం చేసుకుంటున్న ప్రశ్నను మరల తన మెడను అతడి చెవి వరకూ లాగి, "అవునూ- మీ స్నేహితుడి భార్య అన్నారు గదా... మరి తెలియని వారిలా ఆమె పేరు అడిగారేమిటి?" అన్నది దీర్ఘం తీస్తూ.

గుర్నాథానికి నెత్తిన బాదినట్ల నిపించింది ఆమె ప్రశ్న. క్షణం బిత్తరపోయి భార్యనే చూస్తూ ఉండిపోయాడు కళ్ళార్పకుండా.

మంజుల ఆ దంపతుల్ని ముచ్చటగా చూస్తోంది. తనని చూసి నానా భంగిమల్లో మెలికలు తిరిగిపోతున్న గుర్నాథం తన వీథివాడే అన్నట్లుగా లీలగా గుర్తించింది. నవ్వుకున్నది.

గుర్నాథం కోలుకున్నాడు. భార్య చెవి దగ్గరకు తన నోరు తెచ్చి, "నాకు సవాలక్ష మంది స్నేహితులున్నారు. వాళ్ళ భార్యల్ని నా పెళ్ళిలో చూశా కాబట్టి గుర్తు పెట్టుకున్నాను గానీ- వాళ్ళ పేర్లెవ్వరికి గుర్తు!" అన్నాడు తనని తాను సంబాళించుకుంటూ. తన తెలివికి తనకు గర్వం గూడా వేసింది. నిన్నగాకమొన్న పెళ్ళా మయింది- అప్పుడే తనని క్రాస్ యగ్జామిన్ చేయటం గూడా మొదలెట్టిందా అన్న అహం కూడా క్షణం ముఖంలో కదిలింది.

"అమ్మా! నువ్వెళ్ళి కాస్త ఎదురుగ్గా ఆడవాళ్ళ పక్కన కూర్చోగూడదూ!... ఖాళీ కూడా ఉంది గదా... నేనీ బెంచీ మీద కాస్త కూలబడతాను... కాస్త ముసలివాడిని మరి... కాస్త ఏమీ అనుకోకుండా లే అమ్మా!"

"నీ బంద పడ... ఏమిటిరా నీ కాస్త... కాస్త... కాస్త... నా పెళ్ళాం నా పక్కన కూర్చోక మరో ఆడదాని పక్కన కూర్చోటమేమిటి!" ననుగుతున్నట్లుగా ఆ ముసలాడి మొఖంలోకి చూశాడు గుర్నాథం.

భార్య తలెత్తి మొగుడు మొఖంలోకి చూసింది వెళ్ళమంటారా' అన్నట్లుగా.

"కాస్త లే అమ్మా... ముసలి ముండా కొడుకుని!"

ఎక్కడినుంచి ఊడి వడ్డాడో... మధ్యలో రాక్షసుడిలా ఉన్నాడు.

"పావం... పోనీలేండి కూర్చోనా!"

"అందరినీ నమ్మేయటమేనా పిచ్చిమొఖమా... పది నిముషాలు కూర్చొని ఫిట్ వచ్చిన వాడిలా గిలగిల మంటాడు... అంటే మేం అంతా లేచి నిలబడి ఆ మహానుభావుణ్ణి పడుకోబెట్టాలా... దొంగముండాకొడుకులు రైల్లో చాలామంది

ఉంటారు... వాళ్ళను పట్టించుకోకూడదు మనం!"

"కాస్త లే తల్లీ! అసలే ఎండ... ఆపైన చెమట... ఇది వచ్చే పోయేదారి...!"

"పోనీలేండి... ఇటువక్కన వచ్చి కూర్చో కూడదూ... మునలాడు గోల పెడుతున్నాడు గదా!" వెన్నెల మాటల్ని మల్లెల్లా వెదజల్లి నవ్వుతో బుగ్గల్లో సొట్టలు పొడిచేసుకున్నది.

"నిజమే... పావం మునలాడు... లే...లే... ఎంతసేపు అలా దిక్కులు చూస్తూ కూర్చుంటావ్... ఆయన బ్రతిమలాడుతుంటే వినబడటంలా!"

నుమిత్ర చటుక్కున వెళ్ళి మంజుల వక్కన కూర్చున్నది.

గుర్నాథానికి మరో నుళువు కనిపించింది అందులో- తను భార్య మొఖంలోకి చూస్తున్నట్లుగా చూస్తూ వెన్నెల చూపులను గూడా ఆస్వాదిస్తుండ వచ్చు!

"అబ్బ! ఎండ మండి పోతున్నదండి!" అన్నది వమిటతో మొఖం అద్దుకుంటూ వెన్నెల.

"ఇంకాసిని మంచినీళ్ళిమ్మంటారా?" గుర్నాథం మెడను ముందుకువంచాడు.

ఆమె అతడి అదుర్దాను ఒక్క క్షణం కన్నార్పకుండా చూసి, "వద్దండీ... థాంక్సండీ!" అన్నది.

మునలాడు చివర్న బైఠాయించాడు. ఆ పైన విశాలంగా నర్దుకున్నాడు. తరవాత వెనక్కు విశ్రాంతిగా వాలి నీరు కావి వట్టిన పై వంచతో ముఖమంత తుడుచుకొని వక్కనే కూర్చొని "మంచినీళ్ళి వ్వవయ్యా వంతులూ... నీకు పుణ్య ముంటుంది!" అన్నాడు.

గుర్నాథం ఆ మునలాడి వంక చికాగ్గా చూశాడు.

రైలు బీబీనగర్ దాటింది. దూరంగా భువనగిరి కూడ కనవడుతుంది. అది దాటితే యాదగిరిగుట్ట కనబడుతుంది.

వెన్నెల తల వంచుకు కూర్చొని గుర్నాథం దొంగచూపుల్ని కొంటెగా చూస్తూ ఉండి ఉండి పెదాలను మెలితిప్పుతూ, వంటితో కొరుక్కుంటూ, మరింత కవ్విస్తూ అతడిని నానా తిప్పలూ పెడుతున్నది.

నుమిత్రకు భర్త చూపులూ, చేష్టలూ చాలా అనహనాన్ని కలిగిస్తున్నాయి.

'ఎదురుగ్గా అందమయిన ఆడపిల్ల కనబడితే నరి- స్నేహితుడి పెళ్ళామయినా నరే ఒళ్ళూ పై తెలియదు!' అనుకున్నది. 'రెండ్రోజులు అలక పాన్పెక్కేసి తనేమిటో గూడా ఆయనకు చూపించాలి!' అని నిర్ధారించుకున్నది కసిగా.

భువనగిరి స్టేషన్‌లో రైలాగింది.

వెన్నెల మంచినీళ్ళడుగు తుందేమో అనుకున్నాడు. అతడి ఆశ నిరాశ చేస్తూ ఆమె అడగనే లేదు. తనంతట తానే అడుగుదామంటే ఆమె కంటే ముందు ఆ మునలాడు ఆ బాటిల్‌ను తన చేతిలోనుంచి లాక్కొని మొత్తం నీళ్ళన్నీ 'కాస్త...కాస్త' అంటూ తాగేయవచ్చు!

"హాయ్!"

చటుక్కున తననే ఎవరో పిల్చారా అన్నట్లుగా తలెత్తాడు గుర్నాథం.



### శబ్ద శత్రువు

నేటి మానవునికి నరికొత్త శత్రువు శబ్దం! రోజూ మనం వింటున్న అనేక రకాల చప్పుళ్ళ వల్ల శరీరంలో ఒత్తిడి పెరిగి నరాల బలహీనతకు దారి తీస్తుంది. క్రమంగా చెముడు కూడా పెరిగి, మతిభ్రమణకు హేతువౌతుంది. రోడ్ల మీదను, ఫ్యాక్టరీల్లోనూ, సినిమా హాళ్ళలోనూ, నందడిగా ఉండే మార్కెట్టులోనూ వినిపించే ధ్వనుల వల్ల విశ్రాంతి చెడి, చిరాకు, కోపం, వినుగు కలిగి, అనే కానేక మానసిక రుగ్మతలకు దారి తీస్తుంది. ఈ శబ్ద కాలుష్యం మానవుణ్ణి క్రమంగా పిచ్చాసుపత్రిపాలు చేయడంలో గణనీయంగా వని చేస్తుంది. ముఖ్యంగా తక్కువ పౌనర్పున్యం గల 'ఇన్‌ఫ్రా సౌండ్' మహా ప్రమాదకరం. శబ్దాన్ని మనం డెసిబిల్స్‌లో కొలుస్తాం. 0-5 వరకు డెసిబిల్స్ శబ్దం వరవాలేదు కాని అంతకు మించితే అపాయకరం! నందడిగా ఉండే ఆఫీసుల్లో ఒక్కొసారి ధ్వని అరు దాక ఉంటుంది. ఫ్యాక్టరీలలో యంత్రాల చప్పుడు 90-115 దాకా ఉంటుంది. అట్లాంటి పరిస్థితుల్లో మనకి చెముడు రావడం ఖాయం!

భోగా శ్రీనివాసమూర్తి

తనను కాదు వెన్నెలను!

పలకరించటమే గాదు కిటికీలో నుంచి ఆమె చేయి వట్టుకొని "హాయ్...హాయ్" అంటూ ఊపేస్తున్నాడు.

గుర్నాథానికి అతగాడి వరసకు తిక్కరేగింది. ఎంత బజారు మనిషయతే మాత్రం- ఇంత వళ్ళిగ్గానా...?

"ఎక్కడిదాకా?"

"విజయవాడ!"

"పెద్ద కేసేమైనా దొరికిందేమిటి?" కళ్ళూ చికిలించి చూస్తూ చిన్నగా అడిగాడు.

"ఛీ...పో... అవునూ- కనబడటం లేదేంటి ఎక్కడా?"

"అయిదూ పదయితే కనబడతాను రోజా... వెధవది నీ లెఖంతా వందలూ, వేలాయె... మా దొడ్లో చెట్టేమీ లేదు!" పిట్ట కిచకిచ మన్నట్లుగా గొణిగాడు.

"బడాయి... మీకు నేను లెఖ్ఖా! వెధవది వెయ్యయినా గిరాటేసేస్తారు!" అటూ ఇటూ కళ్ళు తిప్పి, "ఏమిటా వెధవ మాటలు... ఎక్కడబడితే అక్కడ!" అన్నది వినుక్కుంటున్నట్లుగా- మొఖంమీద చిరుకోపాన్ని జేర్చుకుంటూ.

గుర్నాథానికి వాళ్ళ నంభాషణ చాలా వెగటుగా ఉన్నది. అయినా తల వంచుకొని ఆత్రంగా ఓ చెవి అటు పారేసి కూర్చున్నాడు.

నుమిత్ర నిద్ర ముంచుకొస్తుండగా జోగుతున్నది. ఆ మగతలోనే తలను మంజుల భుజం మీదకు వాల్చేసింది.

"ఎన్నాళ్ళు బెజవాడ క్యాంప్?"

"ఎంత... రెండు రోజులు... మా అమ్మకు ఒంట్లో బాగులేదుట... చూసొద్దామని!"

"అవునూ- ఏదో కొత్త పిట్టను వట్టినట్లున్నావ్... బాగున్నది... ఎక్కడనుంచి తెచ్చావేం!" అన్నాడు కళ్ళెగరేస్తూ అతగాడు- మంజుల మీదకు వాలి ఉన్న నుమిత్రను చూస్తూ- ఆవిడ మొఖంలో మొఖం పెట్టి.

గుర్నాథం చటుక్కున తలెత్తాడు.

మంజుల తడబడింది.

"కామెర్ల రోగికి కనబడ్డదంతా వచ్చగానే ఉంటుందట!" అన్నది పెద్దగా నవ్వి మంజుల, "-ఈమె నా స్నేహితుడి భార్య!" ఎర్రబడిన మొఖంతో ఊగిపోతున్న గుర్నాథాన్ని ఓ కంట చూస్తూ అన్నది.

అతడు ఫక్కున నవ్వాడు.

గుర్నాథానికి ఒళ్ళు వేడెక్కి సెగలు పొగలై ఉడికి పోతున్నది. ఆ కిటికీలోనుంచి వాడి జుట్టు వట్టుకొని లోవలకు గుంజి తలకాయను తెగకొట్టేయా లన్నంత కోపమొచ్చింది. ఆపైన ఓ చెడిపోయిన ఆడది నుమిత్రను వట్టుకొని తన స్నేహితుడి భార్య అని చెబుతుందా? నాకు తెలియదు- ఎవరో వక్క పాసింజరు అంటే నరిపోయేది గదా!

రైలింజన్ కూత కూసింది అతడి ఆగ్రహాన్ని గ్రహించినట్లుగా. గార్డు విజిల్ ఊదాడు.

"నువ్వా... నీ స్నేహితులు... వాళ్ళ భార్యలు... వాహ్వా... ఏం చెబుతున్నావ్... రేపాదివారం నా పాద ధూళితో నీ గృహం పావన మవ్వబోతున్నది గుర్తుంచుకో!" వెకిలిగా నవ్వాడు- అతడు పాన్ నమిలిన వళ్ళను బయట కళ్ళా పెట్టి.

గుర్నాథం చటుక్కున లేచి నిలుచున్నాడు.

రైలు కదిలింది.

"టా...టా...మరిచిపోకు!"

మంజుల అనహనంగా అటూ ఇటూ కదిలింది. గుర్నాథం వడుతున్న బాధను ఆమె గ్రహించకపోలేదు. ఆమె మనన్సుకూ కష్టం కలిగించినై అతడి మాటలు క్షణం పాటు.

అయినా అలాంటి వాళ్ళమాటలు తనకు నహజమే. అందుకనే మరుక్షణంలో మామూలు మనిషి అవ్వ గలిగింది. మొహానికి ఇంత నవ్వును సెంటెడ్ పౌడర్‌లా పులుముకున్నది.

రైలు స్పీడందుకున్నది.

గుర్నాథం ముందుకు వంగి భార్య చేయి వట్టుకొని ఒక్క గుంజు గుంజి "ఎంతసేపు అక్కడ అలా వడి నిద్రపోతావ్... రా... ఇటు-" అన్నాడు వినుగ్గా- చిరాగ్గా.

'స్నేహితుడి భార్యట... స్నేహితుడి భార్య' లోకంలో ఆడవాళ్ళంతా తనలాగానే ఉంటారనుకుంటుంది కాబోలు... 'వరసలు కట్టేస్తోంది... వరసలు'

అనలు తనదే బుద్ధితక్కువ... అక్కడ దానివక్కన నుమిత్రను కూర్చోనివ్వటమే తను చేసిన తప్పు!

ఇంకా ఇలాంటి అడ్డగాడిదల్లాంటి వాళ్ళు

ఇంకెంత మంది వస్తారో వరంగల్ వెళ్ళేలోగా... ఇంకెన్ని కూతలు కూస్తారో...

సుమిత్ర అతడి ఆకారాన్ని అవతారాన్ని చూస్తూనే అవాక్కయింది. తలతిప్పి తనలో తను నవ్వుకుంటున్న మంజుల వైపునకు చూసింది 'ఏమైందీ' అన్నట్లుగా.

సికింద్రాబాద్ స్టేషన్‌లో నుండి ఈయన చేస్తున్న కోతిచేష్టలకు ఆమె గాని కసురుకోలేదు గదా!

"ఎంతసేపు... లే!"

వక్కనున్న పాసింజర్లంతా 'ఏమైంది' అన్నట్లుగా ఇటు తిరిగారు. అప్పటికీ చివర జేరిన మునలాయన అడగనే అడిగాడు.

"పాపం... నా భుజం మీద తల పెట్టుకొని నిద్రపోతున్నదని ఆమె భర్త కోప్పడుతున్నారు లేండి!" అన్నది నవ్వి మంజుల.

"హూఁ..." మూలిగాడు గుర్నాథం.

భార్యను కిటికీ వక్కన కూర్చోబెట్టి తను వక్కన కూర్చున్నాడు.

తలెత్తలేదు. మాటమాటకి 'స్నేహితుడి భార్యట... స్నేహితుడి భార్య' అనుకుంటున్నాడు.

ఒకటి రెండుసార్లు మంజుల చెవున బడింది అతడి నసుగుడు.

అయినా అతడి మాటలు వినటం లేదన్నట్లుగా కిటికీలో నుంచి బయటకు చూస్తూ ఉండిపోయింది.


గుర్నాథం గంగవెర్రెత్తి పోతున్నాడు. అప్పటిదాకా వెన్నెల్లా అనిపించిన మంజుల క్షణంలో రోహిణీ కార్తిలోని ఎండే అయింది.

"కాస్త మంచినీళ్ళిస్తారా?" అన్నది కవ్విస్తున్నట్లుగా- కళ్ళెత్తి గుర్నాథాన్ని చూస్తూ.

"లేవు... అయిపోయినయి!" అన్నాడు విసురుగా- ఇదుగో ఈ పెట్టెలో ఉన్న ప్యాసింజర్ల కోసమే మోసుకొస్తున్నాను సికింద్రాబాద్ నుంచల్లా- అన్నట్లుగా గొణుక్కున్నాడు.

మొఖం వక్కకు తిప్పుకొని వెగటుగా నవ్వుకున్నది మంజుల!

సుమిత్రకూ అతడి మాటతీరు నచ్చలేదు.



## కాంతి ప్రభావం

రోజులో కాంతి లభించే కాలాన్ని బట్టి జీవులలో మార్పులు వస్తాయి. జింక, గొర్రె వగటి కాలం తక్కువ ఉన్న రోజులలో ప్రత్యుత్పత్తి జరుపుతాయి. కాంతి ప్రభావం బీజకణాలపైన ఉన్నదని తెలుస్తోంది. కొన్ని కుందేళ్ళలో వేసవికాలంలో గోధుమ రంగును, చలి కాలంలో తెల్లటి రంగు గల వెంట్రుకలు పెరుగుతాయి. కృత్రిమంగా వేసవిలో రోజుకు తొమ్మిది గంటల కాంతిని ప్రసరింపజేస్తే తెల్లని వెంట్రుకలు, చలికాలంలో రోజుకు 18 గంటలు కాంతిని ప్రసరింపజేస్తే గోధుమ వర్ణ ముండేటట్లు చేయవచ్చు.

నమ్మెట గోవర్ధన్

ఇప్పటిదాకా ఆమెనే కళ్ళప్పగించి చూస్తున్న ఆయనగారు క్షణంలో అలా ఎందుకు మారిపోయారో అర్థంగాక తికమక పడిపోతున్నది.


రైలు రాయగిరి స్టేషన్ దాటింది.

"కాసిని ఉన్నయ్యేమో చూసేదా?" అంది తలెత్తి.

"నువ్వు నోర్మూసుకో!" అన్నాడు కసురుకుంటున్నట్లుగా.

కొత్త పెళ్ళాంకు నోరు మూసుకోక తప్పలేదు.

బిగునుకుపోయి కూర్చున్నాడు గుర్నాథం.




ఆలేరులో ఆగింది.

గుర్నాథం కదల్లేదు.

జనగామలో ఆగింది.

గుర్నాథం కదల్లేదు.

కాజీపేట వస్తుండగానే- రైలు ఆగీ ఆగకముందే ఒక చేత్తో సూట్కేను పట్టుకొని... మరో చేత్తో సుమిత్ర చేయి పట్టుకొని- బరబరా లాక్కొచ్చాడు బయటకు జనాన్ని తోసుకుంటూ... వాళ్ళ కాళ్ళు తొక్కుకుంటూ.

"ఏవిటండీ హడావుడీ... ఇక్కడ రైలు పదిహేను నిముషాలు ఆగుతుంది!" అన్నది సుమిత్ర భర్తను వింతగా చూస్తూ.

"ఇంకా రైల్లో కూర్చోవాలని సరదాగా ఉన్నదా... రేపు మళ్ళీ వెళ్ళేటప్పుడు ఎక్కుతావుగా!" అన్నాడు విసురుగా. "పద పద... అక్కడ మీ అన్నయ్య మనం కనబడలేదని ఖంగారు పడుతుంటాడేమో!"

ఎదురుగ్గా ఆ వన్నెల చిలక లేకపోవటంతో తన కోపాన్ని తాను నిగ్రహించుకో ప్రయత్నిస్తున్నాడు.

జనాన్ని దాటుకుంటూ ముందుకు వెళ్ళిపోతున్నాడు.

"ఇదుగో మాష్టారూ!" పెద్ద కేక...

అది మంజుల కంఠం లాగానే ఉన్నది.

"మిమ్మల్నే!"

తననే అనిపించింది గుర్నాథానికి.

తననో- మరో ఫ్రెండ్‌నో- అనే అనుమానం కలిగినా ఒక్క క్షణం సంశయిస్తూ వెనక్కు తిరిగాడు.

"మీ వాటర్ బాటిల్ బెంచీ క్రింద మరిచిపోయారు!" అన్నది కిటికీలో నుంచి చూపిస్తూ మంజుల- నవ్వు మొఖంతో అతడినే చూస్తూ.

"నువ్వు వాటర్ బాటిల్ తీసుకోలేదా?" అన్నాడు పెళ్ళాన్ని కోపంగా చూస్తూ.

"మీరు తీసుకున్నారనుకున్నానండి!" నసిగింది సుమిత్ర.

గుర్నాథానికి వెనక్కి వెళ్ళక తప్పలేదు. చూస్తూ చూస్తూ వంద రూపాయల వాటర్ బాటిల్ ఎక్కడ వదులుకుంటాడు.

వెనక్కి వచ్చాడు.

కిటికీ దగ్గరకు వెళ్ళి, "ఇటివ్వండి!" అన్నాడు చికాగ్గా.

"అబ్బ... ఎందుకండీ అంత కోపం?... నేను మీకు కావాలి... నా అందం కావాలి... నా నవ్వులు కావాలి... నా చూపులు కావాలి... నా కళ్ళల్లో కళ్ళుపెట్టి కన్నార్పకుండా గుచ్చి గుచ్చి పదిమందిలోనైనా... వక్కన పెళ్ళామున్నా... సిగ్గు లేకుండా చూస్తూ కూర్చోవచ్చు... నేను మీ స్నేహితుడి భార్యనని చెప్పుకోవచ్చు... కాని నేను మాత్రం మీ భార్యను నా స్నేహితుడి భార్యగా చెప్పుకోగూడదు... అది మీకు చాలా అసహ్యంగా ఉంటుంది... అలా చెబితే నాలాగానే ఆమె చెడిపోయిందే అయిపోతుంది... అంతేనా... వహవా... ఏం మొగవాళ్ళండీ మీరు!" మంజుల ముక్కుపుటాలు ఎగరేస్తూ అన్నది. ●